
2 లో..

## పోషకాహార లోపాన్ని అరికట్టాలి

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 26 మే 2026 పేజీలు : 14

## పోషకాహారం అర్హులైన ప్రతి
# మహిళకు, చిన్నారులకు చేరేలా చర్యలు తీసుకోవాలి

- మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుంది
- ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచుకోవాలి
- మహిళల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ మే 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం అర్హులైన ప్రతి మహిళకు, చిన్నారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మహిళలు, గర్భిణీలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆయనకలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా ...మిగతా 2లో

## ఆలేరులో వడదెబ్బకు పూల వ్యాపారి భాగ్యమ్మ మృతి

**ఆలేరు, మే 25 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఎండల తీవ్రత ఒక ప్రాణాన్ని బలితీసుకుంది. స్థానిక రైల్వే స్టేషన్‌కు ఎదురుగా పూల వ్యాపారం చేసుకుంటూ, జీవనం సాగిస్తున్న సుంకరి భాగ్యమ్మ(79) అనే మహిళ వడదెబ్బ (్రాబఅర్‌తీశీనివ) కారణంగా ఆదివారం రాత్రి దుర్మరణం పాలయ్యారు. కష్టపడి జీవించే పూల వ్యాపారి భాగ్యమ్మ హఠాన్ మరణంతో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు వ్యాపారులు స్థానికులు తీవ్ర ధీబ్బంతిని విచారణ వ్యక్తం చేశారు .



## ప్రజా వాణి ఫిర్యాదులు త్వరగా
# పరిష్కరించాలి

**రాష్ట్రావతరణ దినోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి**
**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.**



**నల్గొండ మే 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని చెప్పారు. ప్రజావాణి సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో ఎప్పటిలాగే ...మిగతా 2లో


2

## ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి....

ప్రమాదవశాత్తు రోడ్డు వెంట జరిగే ప్రమాదాలు చాలా బాధాకరమని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా అన్నారు. రాఘవపురం స్టేజ్ వద్ద జరిగిన కారు రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలిం చారు. అనంతరం మోతె స్టేషన్లో ప్రమాదానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు,

# ప్రజా వాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

### రాష్ట్రవతరణ దినోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. అలాగే డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తే ప్రజలకు సులభంగా ఉంటుంది, ప్రయాస తగ్గుతుందన్నారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, సీఎం కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు, ఇతర ఫిర్యాదులను ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అధికారులు పరిష్కారం చేయాలన్నారు. జూన్ 2న నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లపై సమీక్షిస్తూ జూన్ 2 కు అవసరమైన ఏర్పాట్లు ముందే సిద్ధం చేసుకోవాలని చెప్పారు. స్టేజ్, డయాస్, టెంట్, తాగునీరు, ఇతర అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నందున సాధ్యమైనంత త్వరగా





కార్యక్రమాన్ని ముగించే ఏర్పాటు చేయాలని చెప్పారు. జూన్ 2 నాటి ముఖ్య అతిథి సందేశానికి అవసరమైన నివేదికలను ఆయా శాఖలు తక్షణమే సిపిఒకు సమర్పించాలని చెప్పారు. ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన సీటింగ్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల ద్వారా శకటాల ఏర్పాటు, స్టాల్స్ నిర్వహణ చేపట్టాలన్నారు. అలాగే స్టాల్స్ లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని చెప్పారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం. నుండి నిర్వహించనున్న మహిళా శిశు సంక్షేమ వారోత్సవాలను విజవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని చెప్పారు. జూన్ 1న నిర్వహించే సామూహిక గృహప్రవేశాలకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అందరు జిల్లా అధికారులు వారి సిబ్బందితో సహా హాజరు కావాలన్నారు. ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 46 ఫిర్యాదులు, ఇతర శాఖలకు 57 ఫిర్యాదులు ,మొత్తం 103 దరఖాస్తులు ప్రజావాణిలో ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యూనిక్ డిజెబిలిటీ ఐడి పై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.



# పోషకాహారం అర్హులైన ప్రతి మహిళకు, చిన్నారులకు చేరేలా చర్యలు తీసుకోవాలి

### మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుంది

### ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచుకోవాలి

### మహిళల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ప్రారంభించారు. స్టాల్స్‌లో ప్రదర్శించిన అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పోషకాహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్‌కు వచ్చిన ఒక బాలింత మహిళకు కలెక్టర్ స్వయంగా రాగిజావ అందించారు. మహిళల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. మహిళా సంక్షేమం, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మహిళా వారోత్సవాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్స్ ఆధారిత ఆహార పదార్థాలు మరియు పోషకాహార వంటకాలు ప్రదర్శించబడినవి. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో మండల స్థాయిలో తల్లులు, తండ్రులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు హెల్పర్లతో పౌష్టికాహార వంటకాల పోటీలు నిర్వహించారు. గర్భిణీలు మరియు బాలింతలకు గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం మరియు జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.





ఆరోగ్య శాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు అనీమియా పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై కమ్యూనిటీ న్యూట్రిషన్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, సిపిడిఓలు లావణ్య, నిర్మల, మమత, శ్రీదేవి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని అరికట్టాలి

### తల్లులకు గర్భిణీలకు పోషక పదార్థాలపై అవగాహన

సంస్థాన్ నారాయణపురం, మే 25, (ప్రజాజ్యోతి): పోషకాహార లోపాన్ని అరికట్టాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సువర్ణ, శ్రీలత, నిర్మల అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్ర ంలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పోషకాహార లోపాన్ని తల్లులకు గర్భిణీలకు వివరించారు. స్థానికంగా



పండించే పంటల నుంచి లభించే పోషక పదార్థాలను వాడుకోవాలన్నారు. రక్తహీనతపై మహిళలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల చేత స్వయంగా పోషక పదార్థాల వంటలు తయారు చేయించారు. జంక్ ఫుడ్ లు హోటల్ ఫుడ్లు వాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు గర్భిణీలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి.....

### సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ.

మోతె మే 25 (ప్రజా జ్యోతి ):

ప్రమాదవశాత్తు రోడ్డు వెంట జరిగే ప్రమాదాలు చాలా బాధాకరమని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా అన్నారు.రాఘవపురం స్టేజ్ వద్ద జరిగిన కారు రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మోతె స్టేషన్లో ప్రమాదానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు, ప్రమాదం పై నివేదిక తయారుచేసి అందించాలని, రోడ్డు నిర్మాణ లోపాలు, పొదలు, అడ్డంకులు ఏమన్నా ఉంటే నివేదికలో సూచించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అజాగ్రత్త వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని వాహనాలు నడిపేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీటు బెల్ట్ ధరించాలని ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు ధరించాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను, ప్రమాదాల మరణాలను నివారించవచ్చని తెలిపారు. పోలీస్ శాఖ అనునిత్యం రోడ్డు భద్రత నియమాలు పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ప్రమాదాల నివారణ కోసమే ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు.అనంతరం మోతే పోలీస్ స్టేషన్ పరిశీలించారు సిబ్బందితో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. రహదారులపై నిగా ఉంచాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# స్మార్ట్ మీటర్ల పేరుతో రైతుల కు గుదిబండగా మారనున్న విద్యుత్తు

**తుంగతుర్తి, మే 25, (ప్రజా జ్యోతి):**



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఆర్ డి ఎస్ ఎస్( రివ్యాంపుడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కిం) ప్రీపెయిడి మీ టర్ల విధానాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాని ప్రయత్నంన్నీ మానుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు.సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ విధానం వలన లక్షలాది మంది రైతాంగానికి విద్యుత్ అనేది గుదిబండగా మారిపోయే ప్రమాదం ఉందని అన్నారు, వ్యవసాయానికి విద్యుత్ మోటార్ కనెక్షన్ కోసం ఇప్పుడు కల్పిస్తున్న ప్రభుత్వ సబ్సిడి పూర్తిగా ఎత్తి వేసి మొత్తం అయ్యే ఖర్చు రైతుల పై భారం పడుతుందని అన్నారు.ఉచిత విద్యుత్ అనేది రాష్ట్ర ప్రభుత్వం చెప్పకనే రద్దు చేస్తుందని అన్నారు. రెండువందల యూనిట్లు ఫ్రీ గా పొందే గృహ వినియోగ దారులుగా ఉన్న పేద మధ్య తరగతి చెందిన ప్రజలందరూ ముందుగానే డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.గత ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉన్నప్పుడు కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చినా లొంగకుండా నేను నా రాష్ట్ర రైతాంగానికి మోటార్లవద్ద మీటర్లు బిగించే ది లేదని తెగేసి చెప్పడం జరిగిందని అట్లాంటి నాయకుని ప్రభుత్వాన్ని పోగొట్టుకొని రేవంత్ రెడ్డి మాటలు విని ఓట్లేస్తే ప్రజల. రైతుల పాలిట గుది బండలాగా మారారని విమర్శించారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక. రైతు వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు.రైతులకు ప్రజలకు భారమయ్యే ఆర్ డి ఎస్ ఎస్ కేంద్ర విద్యుత్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గాజుల యాదగిరి, గోపగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి ముదిరెడ్డి రాజేష్ రెడ్డి



**పెన్ పహాడ్ మండలం మే 25 (ప్రజా జ్యోతి):**

రైతాంగం ముఖ్యంగా సన్న చిన్నకారు రైతులు వారి భూములకు సరైన సాగునీరు వసతి లేక వ్యవసాయంలో తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్న విషయాన్ని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉ టీజీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ రమేష్ రెడ్డి సూచన మేరకు ఈరోజు హైదరాబాద్ లో వేం నరేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు మరియు ముఖ్యమంత్రి సలహాదారు పబ్లిక్ అఫైర్స్ వారి నివాసంలో మండలానికి చెందిన రాష్ట్రకాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్ ముదిరెడ్డి కలిసి పెన్ పహాడ్ మండల రైతుల దుస్థితిని వివరించి, మండల రైతాంగం ఎదురుకుంటున్న సాగునీటి సమస్య పరిష్కారానికి సాగర్ ఎడమ కాలువ నుండి ఒక లిఫ్ట్ ను మంజూరుచేస్తూ,మండలం లోని రావి చెరువును రిజర్వాయర్ గా మార్చినట్లయితే దాదాపుగా మండల రైతాంగం ఎదురుకుంటున్న సాగునీటి కష్టాలు తీరుతాయని తెలియజేయడముతో ఇట్టి విషయమై సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాజేష్ ముదిరెడ్డి మాట్లాడుతూ మండల రైతుల పక్షాన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి,పటేల్ రమేష్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కరెంటు మెరుపుతో వరి పంట దగ్ధం

**ఆలేరు మే 25 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో కరెంటు మెరుపు కారణంగా వరి చేను దగ్ధమై రైతుకు భారీ నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతు గంగరాజు రామకృష్ణకు చెందిన వరి పంట ఒక్కసారిగా మంటలకు ఆహుతై సుమారు 50 బస్తాల దిగుబడి నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనతో రైతుకు దాదాపు రూ.50 వేల మేర ఆర్థిక నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. పంట నష్టం కారణంగా తీవ్ర ఆవేదనకు గురైన రైతు గంగరాజు రామకృష్ణ కన్నీళ్లతో తన బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికే వ్యవసాయ ఖర్చులు పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఈ ప్రమాదం మరింత కష్టాల్లోకి నెట్టిందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఘటనపై అధికారులు పరిశీలన జరిపి తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. స్థానిక రైతులు కూడా బాధిత రైతుకు ప్రభుత్వం అండగా నిలిచి నష్టపరిహారం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కరెంటు మెరుపుల వల్ల పంటలకు నష్టం జరగకుండా సంబంధిత శాఖలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కర్తాల శ్రీనివాస్

**భువనగిరి,మే 25 (ప్రజాజ్యోతి)**




తెలంగాణరాష్ట్ర సాధన కోసం 2009,సంవత్సరం నుండి జరిగిన వివిధ ఉద్యమ కార్యక్రమాల్లో,చురుకుగా పాల్గొంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో విస్తరింపజేసిన కర్తాల శ్రీనివాస్ ని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ ప్రకటించారు.ఉద్యమ సమయంలో జరిగిన ధర్నాలు,ర్యాలీలు,నిరాహార దీక్షలు,సభలు మరియు ప్రజా చైతన్య కార్యక్రమాలలో కర్తాల శ్రీనివాస్ విశేష సేవలు అందించారని ఆయన కొనియాడారు.తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన,సంక్షేమం మరియు గౌరవ పరిరక్షణలో ఆయన మరింత చురుకుగా పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, కర్తాల శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమ కారుడికి తగిన గుర్తింపు, గౌరవం,మరియు ప్రభుత్వ పరంగా,అందాల్సిన ప్రయోజనాల కోసం కృషి చేస్తానని తెలిపారు.ఉద్యమ కారుల ఐక్యతతోనే తెలంగాణఆత్మగౌరవం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో,ఉద్యమ కారులకు సభ్య త్వాలు అందజేయడంతో పాటు ప్రత్యేక గుర్తింపు కార్డులు కూడా జారీ చేయనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.

# ద్విచక్ర వాహనానికి లారీ తగిలి ఇద్దరు మృతి

**ఆలేరు మే 25 ప్రజా జ్యోతి**

ఆలేరు నుండి సోమరాజ బావి మీదుగా బైపాస్ రోడ్డు ఎక్కి జనగాం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ను లారీ వెనక నుండి గుద్దడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సోమవారం ఫిర్యాదారుడు ప్రేమ్ బుల్ తండ్రి రతన్ బుల్ వయసు 22 సంవత్సరాలు వృత్తి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వర్కర్ సురేఖత్ జిల్లా నేపాల్ దేశం ప్రస్తుతం నివాసం అనంతపూర్ రోడ్డు ఆలేరు తెలిపిన వివరాల ప్రకారం తమ్ముడు అయినా మీనా బుల్ 21 సంవత్సరాలు మరియు రవి బుల్ నేపాల్ దేశానికి చెందిన ఇద్దరు రాత్రి 12 గంటల 30 నిమిషాలకు ఆలేరు నుండి సోమరాజు బావి మీదుగా బైపాస్ రోడ్డు ఎక్కి జనగాం వైపు వెళ్తున్న క్రమంలో హైదరాబాదు నుండి వరంగల్ వెళుతున్న లారీ అతివేగంతో నిర్లక్ష్యంగా డ్రైవర్ ఈ సం పరమేష్ నడపడంతో వెనుక నుండి బైకును గట్టిగా గుద్దడంతో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. ఆలేరు ఎస్సై వినయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.



# సంఘబంధాల అభివృద్ధికి భవన నిర్మాణాలు



**పెన్ పహాడ్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):**

సంఘ బంధాల అభివృద్ధికి భవన నిర్మాణాలు చేపడుతున్నట్టు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు సర్పంచ్ ఒగ్గు రవి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంఘం బంధాల అభివృద్ధి కోసం,సంఘ బంధాల మహిళలు సమావేశం ఏర్పాటు చేసుకోవడం కొరకు భవన నిర్మాణాలు చేపడుతున్నారు.మండల కేంద్రంలో సంఘ బంధం వి వో ఏ భవనం నిర్మాణం చేపట్టడం ఎంతో ఆనందదాయకమని సంఘబంధం పొదుపు సంఘాలలో ఉన్న మహిళలకు సమావేశం ఏర్పాటు చేసుకోవడం కొరకు తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణాలు చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు.

# గణపవరం దళిత యువకుడు గణేష్ దారుణ హత్య పై అనుమానాలు

**-- నిందితులను కాపాడుతున్నారా**

**ఎస్సీ ఎస్టీ చట్టం అమలు చేయకుండా న్యాయాన్ని దాచిపెడుతున్నారు**

**విలేకరుల సమావేశంలో కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు బల్గూరి మైసయ్య, సైదమ్మ**

**మాకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోము**

**ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరిపించాలని డిమాండ్**

**కోదాడ రూరల్, మే 25( ప్రజాజ్యోతి) :**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి గణేష్ అనే ఇరవై నాలుగు సంవత్సరాల దళిత యువకుడు మే పదిహేను నాడు అమానుషంగా, అతి క్రూరంగా హత్య చేయబడిన ఘటనపై ఈరోజు బాధిత తల్లిదండ్రులు బల్గూరి మైసయ్య, సైదమ్మ మరియు కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తమకు న్యాయం చేయాల్సిన పోలీసు వ్యవస్థే ఎదురు తిరిగి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తోందని కన్నీరు మున్నీరయ్యారు. గణేష్‌ను బట్టలు విప్పించి, తన బట్టలతోనే కాళ్ళు చేతులు కట్టేసి ఇష్టానుసారంగా కొట్టి చిత్రహింసలు చేసి గొంతు కోసి చంపడం సాధారణ హత్య కాదని, ఇది ఒక క్రూరమైన, పాశవికమైన, మానవత్వాన్ని మరిచిన దారుణ నేరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఈ కేసులో నిందితులను పట్టుకోవాల్సిన పోలీసులు, నిజాలను దాచిపెట్టి, కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానం తమకు బలంగా ఉందని వారు ఆరోపించారు.??ఈ కేసులో పోలీసుల వ్యవహారం పూర్తిగా అనుమానాస్పదంగా ఉందని విలేకరుల సమావేశంలో బాధితులు, గ్రామ ప్రజలు ధ్వజమెత్తారు. ఘటన స్థలంలో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను సమర్థంగా వినియోగించకపోవడం సాధారణ నిర్లక్ష్యం కాదు, ఉద్దేశపూర్వక వైఫల్యమే అని మండిపడ్డారు. సేకరించిన వేలిముద్రలు, ఫోరెన్సిక్ ఆధారాలు ఏమయ్యాయో ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్ రాకముందే కథలు చెప్పడం దర్యాప్తా లేక కప్పిపుచ్చడమా అని నిలదీశారు. డిఎస్పీ ప్రెస్ మీట్‌లో చేసిన వ్యాఖ్యలు నిజాలను మాయచేసే ప్రయత్నంగా కనిపిస్తున్నాయని, రెండవ నిందితుడు చెప్పిన అంశాల్లోని కీలక ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా మౌనం వహించడం వెనుక మర్మమేమిటని అడిగారు.?డాగ్ స్క్వాడ్ చూపిన దారిని పక్కనపెట్టి వేరే దారిలో దర్యాప్తు మళ్లించడం, మొదటి రోజు నుంచే కేసును ఒకే కోణంలోకి నెట్టడం దర్యాప్తును తప్పుదారి పట్టించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గణేష్ వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా ప్రేమ వ్యవహారం కోణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అనుమానాస్పదంగా ఉందని, మరణించిన వ్యక్తి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

**?దళితుడి ప్రాణానికి విలువ లేదా**

**ఎస్సీ ఎస్టీ చట్టం ఎందుకు పెట్టడం లేదు**

?బాధితుడు దళిత యువకుడు అయినప్పటికీ, ఈ కేసులో ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు చేయకపోవడం దళితులపై జరుగుతున్న వ్యవస్థాత్మక అన్యాయానికి స్పష్టమైన ఉదాహరణ అని తల్లిదండ్రులు మైసయ్య, సైదమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడి ప్రాణం చవకా లేదా నిందితులు అంత ప్రభావశీలులా అనే ప్రశ్నలకు ప్రభుత్వం మరియు పోలీసు వ్యవస్థ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.





# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

**ముదిరాజ్, రజక సంఘ భవనాల ప్రారంభోత్సవాలు**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం,**

మే 25, (ప్రజాజ్యోతి) : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం 13 లక్షలతో నిర్మించిన ముదిరాజు సంఘ భవనం, 17 లక్షలతో నిర్మించిన రజక సంఘ భవనాలను స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని మౌలిక సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తానన్నారు. రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ సౌకర్యాలు వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీపీ లు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, బుజ్జి నాయక్, గుడిమల్కాపురం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, ముద్దంగుల నరసింహ, కుక్కల నరసింహ, ఏపూరి సతీష్, రాచకొండ రమేష్ బాబు, కిషన్ నాయక్, చిలకరాజు రాజు, నరి జగదీష్, గుత్తా శ్రీధర్ రెడ్డి, రజక సంఘం, ముదిరాజ్ సంగం నాయకులు ఉప్పల వెంకటేష్, ఉప్పల కృష్ణ, నిమ్మల నాగేష్, దుర్గం యాదయ్య, దుర్గం గోపాల్, చింతల సత్యనారాయణ, గ్రామ ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు, సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లందేవి చెరువులో పల్లె దవాఖాన ప్రారంభం

**ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు**

**సంస్థాన్ నారాయణపురం,**

మే 25, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో సోమవారం పల్లె దవాఖాలను గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామానికి వచ్చి వైద్యులు సేవలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శారద, డాక్టర్ రవీనా, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మాచారి, గ్రామ ఉపసర్పంచ్ ముత్యాల కవితా స్వామి, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం ,మే 25, ప్రజా జ్యోతి:**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత నిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు10 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే మహిళా సంఘాలకు సంబంధించిన వివో బిల్డింగు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహిళల కొరకు అనేక పథకాలు చేపడుతుందని మహిళా సంఘాలకు బస్సులు కేటాయించడం,పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సమావేశాల నిర్వహణ కోసం వివో బిల్డింగుల నిర్మాణాల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, పిఆర్ ఏఇ లావణ్య, ఏపిఎం దుర్గాప్రసాద్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా మనీషా ప్రదీప్, నాగారపు సరస్వతి రాము,బాణాల సతీష్ కుమార్,గుండు మహేందర్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి, షేక్ మౌలానా, శ్రీరాముల శ్రీనివాస్, బోల్ల సీతారామరెడ్డి,గుండు పాపయ్య,సీసీ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, మండల సమైక్య సభ్యులు రేఖాలత,షేక్ రజియా, అకౌంటెంట్ జ్యోతి,వివోలు నోసిన లావణ్య,కన్నెబోయిన ఉమారాణి,పంచాయతీ సిబ్బంది నాగరాజు,వెంకన్న పాల్గొన్నారు.

# నాలుగు తులాల బంగారం చోరీ

**ఆలేరు మే 25 ప్రజా జ్యోతి**

మెడలో నుండి నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు చోరీ జరిగిన సంఘటన రాత్రి చోటుచేసుకుంది. సోమవారం ఆలేరు ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని బైరం నగరం గ్రామానికి చెందిన నంద బాలమ్మ ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో తన ఇంటి బయట మంచం పై పడుకొని ఉండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి తన ఇంటి ఆవరణంలోకి ప్రవేశించి మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పూసలతాడును తెంపుకొని గోడ దూకి పారిపోయాడు. తొందర్లోనే వాళ్ళ ఆచూకీ పట్టుకుంటామని పోలీసులు తెలిపారు

# సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దు- ఎంపీడీవో

**నిడమానూరు ,మే25(ప్రజాజ్యోతి)**



:నిడమానూరు మండలంలో పింఛన్ల పంపిణీపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ప్రజలెవరూ నమ్మవద్దని నిడమానూరు ఎంపీడీఓ హిమబిందు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్లపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదని తెలిపారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి పథకాలు లేదా మార్పులు వచ్చినా సంబంధిత అధికారులే ప్రజలకు తెలియజేస్తారన్నారు. నకిలీ వార్తల వల్ల ప్రజలు ఇబ్బందులు పడవద్దని, అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి ఉండాలని సూచించారు.

# న్యాయవాది మొయినుద్దీన్ మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ సంతాపం

**కోదాడ టౌన్, మే 25 (ప్రజా జ్యోతి):**

కబ్జాకు గురవుతున్న వక్ఫ్ బోర్డు భూముల రక్షణ కోసం నిరంతరం పోరాడిన ప్రముఖ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి నిరసనగా సోమవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కోసం మొయినుద్దీన్ చేసిన పోరాటాలు, న్యాయపరమైన సేవలు మరువలేనివన్నారు. ఆయన మరణం న్యాయవాద రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. భూకబ్జాలకు వ్యతిరేకంగా నిలబడిన ఒక నిబద్ధత గల వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కోర్టు ప్రాంగణంలో మౌనం పాటించారు. మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సీనియర్ న్యాయవాదులు వై సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరావు, ఈదుల కృష్ణయ్య, కమిటీ సభ్యులు జాయింట్ సెక్రెటరీ జానీ పాషా, ట్రెజరర్ కెవి రావు, పెద్దబ్బాయి, ఉయ్యాల నరసయ్య, దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్,తాటి మురళి, రియాజ్, దావీదు, కోదండపాణి, నాగుల్ మిర, గోవర్ధన్, రవీందర్, శ్రవణ్ కుమార్, రేణు, చక్రం పాల్గొన్నారు.



# నిత్యం ప్రజాసేవ లో పెన్పహాడ్ ఎస్సై గోపికృష్ణ

**పెన్ పహాడ్, మే 25(ప్రజా జ్యోతి):**




పెన్ పహాడ్ మండలంలో శాంతిభద్రతలను సరికొత్త పంథాలో నడిపిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) కస్తాల గోపికృష్ణ. కేవలం శాంతిభద్రతలను కాపాడటమే కాకుండా, సామాజిక బుగ్మతలపై ఉక్కుపాదం మోపుతూ ఆయన చేస్తున్న కృషిపై మండల ప్రజలు, ఉన్నతాధికారులు ప్రశంసలు తెలియపరుస్తున్నారు.గంజాయి,గుడుంబా రహితంగా మార్పు యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న గంజాయి మహమ్మారిపై ఎస్సై కస్తాల గోపికృష్ణ మొదటి నుంచీ పటిష్టమైన చర్యలు చేపట్టారు. మండలంలో గంజాయి జాడ లేకుండా కఠినమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. దశాబ్దాలుగా తాండ గ్రామాలలో వేధిస్తున్న గుడుంబా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ, దాడులు నిర్వహించి పెన్ పహాడ్‌ను 'గుడుంబా రహిత మండలం'గా తీర్చిదిద్దారు. నేరాల నియంత్రణే ధ్యేయంగా ప్రధాన గ్రామాలలో స్వయంగా చొరవ తీసుకుని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసి రక్షణ కవచంగా నిలిచారు.చాకచక్యంగా కేసుల ఛేదన.ఇటీవల మండల కేంద్రంలో జరిగిన ఒక భారీ బంగారం చోరీ కేసును ఎస్సై గోపికృష్ణ అత్యంత వేగంగా, చాకచక్యంగా ఛేదించారు. దొంగలను పట్టుకోవడమే కాకుండా, లూటీ అయిన ప్రతి గ్రాము బంగారాన్ని రికవరీ చేసి బాధితులకు అప్పగించి పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచారు. అలాగే,ఒక మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేలా పక్కా శాస్త్రీయ ఆధారాలను సేకరించి తన వృత్తి నైపుణ్యాన్ని చాటారు.ఈ అద్భుతమైన పనితీరుకు గాను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసలు అందుకోవడం విశేషం.శాంతియుత వాతావరణంలో ఎన్నికలు ,ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సై చూపిన వ్యూహాత్మక చొరవ అభినందనీయం. మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి శాంతిభద్రతలను కాపాడారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌పై త్వరితగతిన స్పందిస్తూ, బాధితులకు తక్షణ న్యాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, ప్రజల పట్ల స్నేహపూర్వక పోలీసింగ్‌ను అందిస్తున్నారు

# మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి**

**22 వ వార్డు కౌన్సిలర్ తునాం కృష్ణ**

**కోదాడ టౌన్, మే 25 (ప్రజా జ్యోతి):**



ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని కోదాడ పురపాలక సంఘం 22వ వార్డు కౌన్సిలర్ తునాం కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శ్రీసాయినగర్‌లో ఫరీద్ నగర్ స్లమ్ సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను మహిళలు విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా 22వ వార్డులో ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న అర్హులైన పేదలందరినీ గుర్తించి, వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్పి షేక్ హసీనా, మహిళా సంఘాల లీడర్లు షేక్ ఖాతిజా బి, సీతమ్మ, కవితా, శ్వేతా, నాగమణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికతోనే మహిళా సంఘాల బలోపేతం

## మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
## మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి
## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు





**కోదాడ టౌన్, మే 25( ప్రజా జ్యోతి):**

పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లిశ్వరి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబులు అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలాజీ నగర్ ఏడవ వార్డులో ఏర్పాటు చేసిన స్లమ్ సమాఖ్య సర్వసభ్య సమావేశానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నదని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలన్నారు. మహిళా సమాఖ్యల బలోపేతానికి, పట్టణ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. మెప్మా విభాగం ఆధ్వర్యంలో నేటి నుండి 30 వరకు జరగనున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోదాడలోనే నెంబర్ వన్ స్థానంలో ఇతరులకు ఆదర్శంగా పొదుపు సంఘాలను నడుపుతున్న బాలాజీ నగర్ లీడర్లను, ఆర్పి లను శాలువా,పూల బొకేలతో ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చైతన్య నాయక్, మాజీ కౌన్సిలర్ సైదా నాయక్,మెప్మా సీఈవో వెంకన్న, ఆర్పీలు షేక్ పర్వీన్, షేక్ షాహిన్ మహిళా సంఘాల లీడర్లు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కులానికి,పార్టీకి మంచి పేరు తీసుకురండి!

## పెటిక కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచనలు!

**కోదాడ రూరల్, మే 25(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర పెటిక కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా నియామకమై బాధ్యతలు స్వీకరించిన దొంగరి వెంకటేశ్వర్లు (డివి) సోమవారం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు (డివి), వైస్ చైర్మన్ బుడిగం శ్రీనివాస్‌లను ముఖ్యమంత్రి అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం వారిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కార్పొరేషన్ పదవులకు పూర్తి న్యాయం చేయాలని సీఎం సూచించారు. పెటిక కుల అభ్యున్నతితో పాటు పార్టీకి కూడా మంచి పేరు తీసుకురావాలని, రాష్ట్రంలోని పెటిక యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, చిన్న వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. త్వరలోనే కార్పొరేషన్ విధివిధానాలు రూపొందించి, అవసరమైన నిధులను విడుదల చేస్తామని స్పష్టం చేశారు.

?అండగా నిలి పెద్దలకు కృతజ్ఞతలు..

?అనంతరం కార్పొరేషన్ తొలి చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు (డివి) మాట్లాడుతూ,రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో ఈ పదవికి పూర్తి వన్నె తెచ్చే విధంగా అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. తనకు ఈ



అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తన ఎదుగుదలకు నిరంతరం సహకరిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.?రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెటిక కులబంధువుల ఆశయాలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా సేవలు అందిస్తామని దొంగరి వెంకటేశ్వర్లు (డివి) పేర్కొన్నారు. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన కుల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం కార్పొరేషన్ ద్వారా అండగా నిలవడం, మరియు చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిచ్చి సమాజంలో వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కులపెద్దలు, నాయకులందరినీ కలుపుకొని, అందరి సలహాలు, సూచనలతో కార్పొరేషన్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# కొత్తగూడెం జంక్షన్ వద్ద అండర్‌పాస్ నిర్మించాలని ఎంపీకి వినతి



**భూదాన్ పోచంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):**

పోచంపల్లి– కొత్తగూడెం జంక్షన్ వద్ద అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ భువనగిరి అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం రైల్వే క్రాసింగ్ వద్ద అండర్‌పాస్ సౌకర్యం లేకపోవడంతో స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్ సెంటర్ వద్ద వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోతుండటంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రమాదాలను నివారించేందుకు వెంటనే అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని కోరారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పోచంపల్లి ఎక్స్ రోడ్ వద్ద అండర్‌పాస్ నిర్మాణం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి స్పందించిన ఎంపీకి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సేవా గుణం ఉన్న వారు ఇండియన్ రెడ్ క్రాస్ లో చేరాలి



**మోత్కూరు, మే 25 (ప్రజా జ్యోతి):**

సమాజ సేవ చేయాలనే గుణం ఉన్న ప్రతి ఒక్కరు

అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. జూన్ నెల 15 వరకు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూరు సిఐ వెంకటేశ్వర్లకు శాశ్వత సభ్యత్వ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భువనగిరిలోని తమ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా డాటా సెంటర్ ను ఏర్పాటు చేసి సభ్యత్వాలను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఆపదలో ఉన్న వారికి సేవ చేసే అవకాశం రెడ్ క్రాస్ కల్పిస్తుందని పేర్కొన్నారు. రక్తదానాన్ని ప్రోత్సహించడంలో, ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించడంలో రెడ్ క్రాస్ సంస్థ ముందుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ అంజయ్య, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నరసింహ పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలు వరి కొయ్యకాల్లు తగల బెడితే చర్యలు తప్పవు. ఎస్ ఐ

**నాగారం మే 25 ప్రజా జ్యోతి.**



పంట వ్యర్థాలు వరి కొయ్యకాల్లు తగలబెట్టి పరమాదాలకు కారణమైతే చట్ట పరమైన చర్యలు తప్పవని నాగారం ఎస్ ఐ చిరంజీవి అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంటలు పెట్టి అజాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రమాదాలకు కారణమైన వారి పై కాలుష్య నివారణ చట్ట కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వరి పంట పొలలో మంటలు పెట్టే విధానాన్ని రైతులు మానుకోవాలని కోరారు. మంటల వల్ల ఆస్తి నష్టం జరిగితే మంటలు పెట్టిన వ్యక్తి బాధ్యత వహించాల్సి వస్తుంది అని అన్నారు. రైతులు పంట వ్యర్థాలు వరి కొయ్యకాల్ల విషయం లో వ్యవసాయ అధికారి సూచనలను పాటించాలి అని అన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా కాకునూరి మహేందర్

**భువనగిరి మే 25**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా,భువనగిరి పట్టణానికి చెందిన కాకునూరి మహేందర్ నియమితు లయ్యారు. న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ,కార్యాలయం ఇందిరా భవన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం సదస్సులో,జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజ్ పాల్ గౌతమ్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ కోఆర్డినేటర్ శ్రీ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. అలాగే,ఇందిరా భవన్ లో జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జాతీయ సమన్వ యకర్త శ్రీ కొప్పుల రాజు పదిహేను రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్న సదస్సులో యాదాద్రి భువనగిరి,జిల్లా పక్షాన పాల్గొనడం జరిగింది.తనను జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకరించిన జిల్లా మంత్రులు,ప్రభుత్వ విప్పు డిసిసి అధ్యక్షులు శ్రీ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు జిల్లా సమన్వయకర్తమంజుల సూర్య కిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు..నేటి నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేసి రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో ఎస్సీ విభాగం,పాత్ర ఉండే విధంగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు..



# కోదాడలో భారీ భూ అక్రమాలు

## కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన ధర్నా!

## సర్వే నెంబర్లు 615, 616 లలో అక్రమ పట్టా మార్పిడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు..

## సమగ్ర విచారణ జరిపిస్తామని జిల్లా కలెక్టర్ సానుకూల హామీ!

**కోదాడ టౌన్,మే 25 (ప్రజాజ్యోతి):**

కోదాడ మండల పరిధిలోని కోదాడ గ్రామ రెవిన్యూ పరిమితుల్లో గల సర్వే నెంబర్లు 615 మరియు 616 లలో భారీ ఎత్తున భూ అక్రమాలు, అక్రమ పట్టా మార్పిడులు జరిగాయని ఆరోపిస్తూ శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతులు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తమకు వంశపారంపర్యంగా వస్తున్న వ్యవసాయ భూములను కొందరు అధికారులు, ప్రైవేటు వ్యక్తులు కుమ్మక్కై అక్రమంగా ఇతరుల పేరిట రికార్డుల్లో మార్చేశారని రైతులు



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు పల్లా సీతారామాంజనేయులు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి వస్తున్న సర్వే నెంబర్లు 615, 616 లలోని వ్యవసాయ భూమి తమ తండ్రి స్వర్గీయ పల్లా సైదయ్య పేరిట గతంలో పట్టాదారు పాస్ బుక్ జారీ అయిందని తెలిపారు. అయితే తమ తండ్రి పూర్తి వైకల్యంతో మంచాన పడటాన్ని ఆసరాగా చేసుకుని, 2018 లో ప్రవేశపెట్టిన రైతుబంధు పైసలు రాకపోవడంతో ఆరా తీయగా ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తమ భూమిని అక్రమంగా చిత్తలూరి చందర్ రావు మరియు వనపర్తి ధనమ్మ, వనపర్తి ఉపేందర్ ల పేర్లపై తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కోదాడ మండల సర్వేయర్, గిర్దావర్, వీఆర్వోలు స్థల పరిశీలన చేసి ఈ భూమిపై పల్లా యశోదమ్మకు డిజిటల్ సంతకం పెండింగ్‌లో పెట్టారని, కానీ ఆ తర్వాత కేవలం వారం రోజుల వ్యవధిలోనే అప్పటి తహశీల్దార్ పూర్తి భిన్నంగా తప్పుడు నివేదికలు ఇచ్చి అక్రమార్కులకు కొమ్ముకాచారని బాధితుడు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 30 సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తి యొక్క పట్టాను ఆధారంగా చేసుకుని పెండింగ్ మ్యుటేషన్ పేరిట నెంబర్ 2500021997 తో రెండోసారి అక్రమంగా మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేశారని ఆరోపించారు. అక్రమంగా రికార్డుల్లో నమోదైన వనపర్తి ధనమ్మ పేరిట గల రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెంబర్ 325/2002 ను తక్షణమే రద్దు చేయాలని, గతంలో తప్పుడు నివేదికలు ఇచ్చి అక్రమాలకు సహకరించిన అప్పటి గ్రామాధికారి, తహశీల్దార్‌లపై క్రిమినల్ మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత రైతు కుటుంబానికి రావలసిన రైతుబంధు లేదా రైతుభరోసా నిధులను ఇప్పించి, రెవిన్యూ రికార్డులలో పల్లా సీతారామాంజనేయులు పేరును పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల నిరసన





అనంతరం బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు జరిగిన అన్యాయంపై సమగ్ర ఆధారాలతో కూడిన ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ భూ అక్రమ పట్టా మార్పిడి మరియు రికార్డుల తారుమారు వ్యవహారంపై కోదాడ రెవిన్యూ డివిజనల్ అధికారి నేతృత్వంలో ప్రత్యేక విచారణ జరిపించి, బాధ్యులైన అధికారుల పై, అక్రమార్కులపై కఠిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, రైతులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన మరియు ఫిర్యాదుల కార్యక్రమంలో శ్రీరంగాపురం గ్రామ రైతులు పల్లా సీతారామాంజనేయులుతో పాటు రైతులు వెంకయ్య, గోవిందు, నరేష్, విజయలక్ష్మి, నాలం రాజన్న, అశోక్, వెంకటేశ్వర్లు మరియు పెద్ద సంఖ్యలో బాధితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దామరచర్లలో శిక్షణ జాగిలాలతో పోలీసుల తనిఖీలు

**దామరచర్ల, మే 25,( ప్రజాజ్యోతి ):**

సాధారణ తనిఖీలలో భాగంగా దామరచర్ల మండల కేంద్రంలో సోమవారం వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన జాగిలాలు , ఈగల్ ఫోర్స్ తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా ను అరికట్టేందుకుగాను మండల కేంద్రంలోని అనుమానిత షాపులు, హోటల్స్, పాన్ షాప్ లు టీ స్టాల్స్ లలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్,అసాంఘిక కార్యకలాపాలపై ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు అందించి సహకరించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



# విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచేందుకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు ఉపయోగపడ్డాయి

## – స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి

**మిర్యాలగూడ, మే 25,( ప్రజాజ్యోతి ):**

వేసవి సెలవులు వృధా కాకుండా విద్యార్థుల్లో మరింత సృజనాత్మకత పెంచేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాలు ఉపయుక్తంగా ఉన్నాయని మండల ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లో నిర్వహించిన క్రాఫ్ట్, డ్రాయింగ్, ఫ్యాషన్ డిజైనింగ్,బ్యూటీషియన్, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు క్రీడా అంశాలలో ఎంతో ఆసక్తి, అభిరుచితో పాల్గొని నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారనితెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగంచేసుకుంటూ విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు గీసిన బొమ్మలు,కుట్లు అల్లికలు, మెహందీ ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిప్రోత్సహించారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మండల విద్యాధికారి ధర్మానాయక్, ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, కిరణ్, సరిత, రేణుక, కృష్ణవేణి, తనుజ, ముంతాజ్ బేగం, అనిత జ్యోతి,బేబీ రాణి, పద్మజ, లక్ష్మి, ధనమ్మ,






యునస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## – అంకిరెడ్డిగూడెంలో భారీ ప్రైవేట్ గోదాం కేటాయింపు

## – 10 రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**చౌటుప్పల్, మే 25 ( ప్రజా జ్యోతి):**

రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. వరి ధాన్యం నిల్వ సమస్యను పరిష్కరించేందుకు చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలో 12 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉన్న ప్రైవేట్ గోదామును రైతుల వినియోగానికి కేటాయించినట్లు తెలిపారు. సోమవారం అధికారులతో కలిసి గోదామును పరిశీలించిన ఎమ్మెల్యే నిల్వ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది వరి దిగుబడి అనూహ్యంగా పెరిగిందన్నారు. గతంతో పోలిస్తే చౌటుప్పల్ మండలంలో రెండు రెట్లు, నారాయణపూర్ మండలంలో నాలుగు రెట్లు అధికంగా ధాన్యం వచ్చిందని చెప్పారు. హమాలీల కొరత, కొందరు రైస్‌మిల్లర్ల నిర్లక్ష్యం కారణంగా కొనుగోళ్లలో జాప్యం జరిగిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యంతో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు ప్రభుత్వం తరఫున క్షమాపణలు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాబోయే 10 రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం సేకరణ ఎ చేయాలని అధికారులను ఆదేశించారు. అంకిరెడ్డిగూడెం గోదాం ద్వారా సుమారు 1.50 లక్షల క్వింటాళ్ల ధాన్యానికి నిల్వ సౌకర్యం కల్పించామని,



అవసరమైతే మరిన్ని ప్రైవేట్ గోదాములను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బస్సు సమయ మార్పుతో ప్రయాణికుల ఆవేదన

## యథావిధిగా రాత్రి 9:30కే బస్సు నడపాలని మేనేజర్‌కు వినతి





**భూదాన్ పోచంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):**

ఉపాధి కోసం ప్రతిరోజూ హైదరాబాద్ వెళ్లే భూదాన్ పోచంపల్లి పట్టణం, పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సమయ మార్పుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబాల కోసం కష్టపడి పనిచేసి రాత్రి వేళల్లో స్వగ్రామాలకు చేరుకునే ప్రయాణికులకు బస్సు సమయ మార్పు మరింత కష్టాలను తెచ్చిపెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీలుసుఖ్‌నగర్ డిపోకు చెందిన గౌస్‌కొండ బస్సు గతంలో రాత్రి 9:30 గంటలకు బయలుదేరేది. అయితే ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా బస్సు సమయాన్ని గంట ముందుకు మార్చడంతో ఉద్యోగులు, కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పనులు ముగించుకుని బస్టాండ్‌కు చేరుకునేలోపే బస్సు వెళ్లిపోతుండడంతో స్వగ్రామాలకు చేరుకోవడం కష్టంగా మారిందన్నారు. ముఖ్యంగా ఆ బస్సు వెళ్లిపోయిన తర్వాత ఆ మార్గంలో మరో బస్సు సౌకర్యం లేకపోవడంతో రాత్రివేళల్లో బస్టాండ్‌లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. కొందరు అధిక చార్జీలు చెల్లించి ప్రైవేట్ వాహనాల్లో వెళ్లాల్సి వస్తోందని, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కావున యథావిధిగా రాత్రి 9:30 గంటలకే బస్సు నడపాలని, అలాగే భూదాన్ పోచంపల్లి చెరువు కట్టపై కాకుండా ముక్తాపూర్, రేవణపల్లి మీదుగా గౌస్‌కొండ వెళ్లేలా చర్యలు తీసుకోవాలని డిపో ు వినతిపత్రం అందజేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.

# సామాజిక స్పృహను తో స్పందించి మంటలు అర్పిన ఎస్ ఐ చిరంజీవి

**నాగారం మే 25 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని ప్రగతి నగర్ లో సోమవారం మంటలు వ్యాపించడం తో సామాజిక స్పృహ తో స్పందించిన ఎస్ ఐ చిరంజీవి మంటలను ఆర్పివేసి పెను ప్రమాదాన్ని తపించారు. విధినిర్వహణ లో భాగంగా ప్రగతి నగర్ వెళ్లి వస్తుండగా పత్తి మిల్లు మరియు క్రషర్ మిల్లు మధ్య గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం తో మంటలు వ్యాపించి రోడ్డు వెంట వ్యాపిస్తుండటంతో అది గమనించిన సామాజిక స్పృహ తో స్పందించి తన సిబ్బందితో కలిసి మంటలను ఆర్పి వేశారు. విధి నిర్వహణతోపాటు సామాజిక స్పృహను కలిగి ఉండడం గొప్ప విషయమని పలువురు అభినందించారు. ఆయన వెంట హోమ్ గార్డ్స్ యువరాజ్ వెంకన్న తదితరులు ఉన్నారు.



# పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ, మే 25,( ప్రజాజ్యోతి ):**

నియోజకవర్గంలోని మిర్యాలగూడ, వేములపల్లి,దామరచర్ల మండలాలలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సోమవారం విలేజ్ ఆర్గనైజేషన్ మహిళ సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన చేశారు. వేములపల్లి మండల కేంద్రంలో, మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి గ్రామంలో, దామరచర్ల మండల కేంద్రాలలో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలనే లక్ష్యంతోనే మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యాలయాలు అందుబాటులోకి వస్తే మహిళ సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఏపీఎంలు, సిసి లు, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యంపై రైతు ధర్నా...

**- బీఎస్పీ మండల అధ్యక్షుడు మీసాల సైదులు**

**భూదాన్ పోచంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి)**

మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ మంగళవారం ఉదయం భూదాన్ పోచంపల్లి--భువనగిరి చౌరస్తాలోని నేతాజీ విగ్రహం వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించనున్నట్లు బీఎస్పీ మండల అధ్యక్షుడు మీసాల సైదులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రోజుల తరబడి నిల్వ ఉంచాల్సి వస్తోందని, సరైన ఏర్పాట్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొనుగోళ్లలో జాప్యం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా అకాల వర్షాల భయంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో తగిన సిబ్బంది, హమాలీలు, లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించే ఈ ధర్నాకు రైతులు, ప్రజాసంఘాలు, యువకులు, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలపాలని కోరారు.



# విజయ విహార్ జింకల పార్కులో అగ్నిప్రమాదం

**షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు**

**రెండున్నర ఎకరాలు దహనం**

**మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది**

**నాగార్జునసాగర్ మే 25 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్‌లోని ప్రముఖ విజయ విహార్ అతిథి గృహ ప్రాంగణంలో ఉన్న జింకల పార్కులో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పార్కులోని సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో నిప్పు అంటుకుంది,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హఠాత్తుగా సంభవించిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జింకల పార్కులోని పొడి గడ్డికి మంటలు అంటుకున్నాయి. ఎండ తీవ్రతకు మంటలు వేగంగా వ్యాపించాయి.అయితే,ప్రమాదాన్ని గమనించిన విజయ విహార్ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో స్పందించారు.వెంటనే అందుబాటులో ఉన్న వనరులతో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు,సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది కూడా తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని, శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు.సిబ్బంది,అగ్నిమాపక దళం సకాలంలో స్పందించడం వల్లే పెద్దగా ఆస్తి నష్టం జరగలేదని,పార్కులోని ఎలాంటి హాని కలగలేదని స్థానికులు తెలిపారు.






# ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం

**ఆలేరు , మే 25 ప్రజా జ్యోతి**

రైతు ఆరు గాలం రక్తాన్ని చెమటగా మార్చి ధాన్యాన్ని పండిస్తే పండించిన పంటను కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంతో రైతు కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు . సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అనంతరం కందడి మణిపాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంట ఎక్కడ కల్లాలో అక్కడే నిలిగిపోతున్నాయి.ప్రభుత్వం కొనుగోలు చేసే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవరిస్తుందని రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం తనకేమి సంబంధం లేదన్నట్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పాలన నడుస్తుందని ధాన్యం కొనుగోలు విషయంలో దళారులు,రైసు మిల్లర్లు అవినీతి అధికారులు సిండికేట్ అయి ప్రభుత్వం పాలించే నాయకులు చోద్యం చూసినట్లు చూస్తున్నారని అన్నారు . పేరుకే ప్రజాపాలన రాష్ట్రంలో రాజ్యమేలేది అవినీతి పాలన,దళారుల పాలన రాజ్యమేలుతుందని అన్నారు . రైతుల సమస్యను పరిష్కరించడంలో ధాన్యం కొనుగోలు చేసే విషయంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు . ఇకనైనా ప్రభుత్వం తక్షణమే రైతు పండించిన ధాన్యాన్ని వారం 10 రోజులలో కల్లాలలో ఒక గింజ ఉండకుండా పూర్తిగా కొనుగోలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి , మంత్రుల ఇల్లు ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్,కొడే ఉపేందర్,కానుగంటి శ్రీనివాస్, వడ్డబోయిన బిక్షపతి,యాదగిరి,చంద్రయ్య, మల్లేష్,శ్రీధర్,బాలమ్మ, నర్సమ్మ,లక్ష్మి,చంద్రమ్మ, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, మే 25,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ లో సోమవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు తెలిపారు. రెడ్డి కాలనీ ఆర్చ్ వద్ద సుమారు 60 -65 సంవత్సరాల వయసు గల వ్యక్తి చనిపోయి ఉండగా, వంటిపై బ్లూ కలర్ పాయింట్, తెల్ల షర్ట్, రెడ్ కలర్ టవల్ కలిగి ఉన్నాడు. ఎండ వేడిమి తట్టుకోలేక వడదెబ్బతో చనిపోయి ఉంటాడని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి,ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మృతిని ఆచూకీ ఎవరైనా గుర్తుపట్టినట్లయితే, పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.



# అంగన్వాడి నూతన భవన నిర్మాణం.. ప్రారంభించిన ఎమ్మెల్యే



**నూతనకల్ ...మే 25 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో నిర్మించిన అంగన్వాడి కేంద్రం నూతన భవనాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీలోని చిన్నారులకు పోషకాహారాన్ని అందించడంతోపాటు ఉత్తమమైన విద్యను నేర్పించాలని, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసోజు మదనాచారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న,కాంగ్రెస్ పార్టీ వార్డ్ సభ్యులు చిప్పలపల్లి రాంబాబు, బోల్క స్రవంతి,బొల్క చంద్రయ్య, నాయకులు సోమిరెడ్డి మల్లారెడ్డి, పసుల యాదగిరి,కాసోజు ఉపేందర్,సామ రాజశేఖర్ రెడ్డి, కాసోజు మధు,చిప్పలపల్లి సందీప్,గుర్రం వెంకన్న, బొబ్బసాయిరెడ్డి,కనకం వెంకన్న, కనకం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అంగన్వాడి టీచర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి పీహెచ్‌సీ అప్‌గ్రేడ్‌కు స్పీకర్‌కు వినతి

**భూదాన్ పోచంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):**

పట్టణంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా (30 పడకల ఆసుపత్రి) అప్‌గ్రేడ్ చేయాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ తడక వెంకటేశ్వర్లు పాలకవర్గం వినతిపత్రం అందజేశారు. పోచంపల్లి పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అవసరమని పేర్కొన్నారు. మూసీ పరివాహక ప్రాంతం, కాలుష్యం కారణంగా ప్రజలు వివిధ వ్యాధులతో బాధపడుతున్నారని, పేద కుటుంబాలు ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పోచంపల్లి పీహెచ్‌సీని అవసరమైన సిబ్బంది, ఆధునిక పరికరాలు, 24 గంటల వైద్య సేవలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య యాదవ్, దేవరాయ కుమార్, సూరపల్లి రాధిక రమేష్, జినుకుల లావణ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం పాటించిన ఘనత ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ది

## మోత్కూర్ లో జరిగే సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**తుంగతుర్తి, మే 25, (ప్రజా జ్యోతి):**

ఈనెల 29న మోత్కూరులో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులుగా ఎన్నికైన ప్రత్యేక తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకురాలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మనమరాలు చిట్యాల స్వాతి, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మలకు నిర్వహించే సన్మాన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ సన్మాన సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరుకానున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర



రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బికోజి,జిల్లా నాయకులు రేగటి రవి, సుంకరి జనార్ధన్,రేగటి వెంకటేష్, పొన్నాల సృజన్ దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్, గంగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ,వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన..



**నూతనకల్ ..మే 25 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని లింగంపల్లి, మాచినపల్లి గ్రామపంచాయతీలలో ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రైతులకు,హమాలి కూలీలకు,ఉపాధి హామీ కూలీలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాతనే పనికి వెళ్ళాలని సూచించారు.గర్భిణీలు, బాలింతలు,చిన్న పిల్లలు,60 సంవత్సరాల పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాదులతో బాధబడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం,వణకు పుట్టడం,మగతగా ఉండడం, ఫిట్స్ రావడం,పాక్షికంగా అపస్మారక స్టితిలోకి వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ,నిమ్మ రసం,కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం,టోపి,గొడుగు,తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు.ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్,ఫీల్డ్ అసిస్టెంట్లు,రేషన్ డీలర్స్ వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని,అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, సర్పంచ్ గుగులోత్ కోటేష్ నాయక్,హెచ్ ఏ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఏఎన్ఎం విజయ కుమారి,ఆశా కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సతీష్‌ను సన్మానించిన పాత్రికేయులు

**నాగార్జునసాగర్,మే 25 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ విజయపురి పట్టణ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన సతీష్‌ను సోమవారం స్థానిక సీనియర్ పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు,స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు కుకుడాల మల్లికార్జునరావు, శ్యాంకుమార్,అప్పారావు లు నూతన ఎస్ఐని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు,




# మద్యం మత్తులో ఇద్దరి మధ్య గొడవ ఒకరు మృతి

పెన్ పహాడ్ 25(ప్రజా జ్యోతి):

మద్యం మత్తులో ఇద్దరి మధ్య గొడవ రావడంతో ఒకరు మృతి చెందిన సంఘటన పెన్ పహాడ్ మండల పరిధిలోని న్యూ బంజరహిల్స్ తండా పరిధిలో చోటు చేసుకుంది ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు అయిన మృతుడు శ్యామ్ ఠాకూర్ వయస్సు.32సం.లు మరియు మిథున్ కుమార్ వయస్సు.30 వీరిరువు న్యూ బంజారా హిల్స్ తండ గ్రామ శివారున గల సువర్ణజ్యోతి రైస్ మిల్లులో కూలి పని చేస్తుంటారు ఇద్దరు కలిసి మద్యం తాగి ఒకరినొకరు గొడవ పెట్టుకున్నారు. అతిగా మద్యం సేవించి ఉన్న శ్యామ్ ఠాకూర్ ను మిథున్ కుమార్ కొట్టి నెట్టి వేయగా శ్యామ్ ఠాకూర్ కింద పడి అనారోగ్యం పాలై చికిత్స పొందుతూ తేదీ 22.05.2026 రోజున మరణించినాడు.కాగా నేరస్థుడు అయిన మిథున్ కుమార్ ను కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్ కోర్ట్ కు పంపనైనది అని ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపారు.

# మిల్లుల వద్ద లారీలు నిల్వ ఉండొద్దు- కలెక్టర్ అనురాగ్ జయంతి





**భూదాన్ పోచంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి)**

రైస్ మిల్లుల వద్ద ధాన్యం లోడ్‌తో వచ్చిన లారీలు వెంట వెంటనే అన్లోడ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లిలోని సోమేశ్వర రైస్ మిల్లులను రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకరెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుల వద్ద ఉన్న ధాన్యం లోడ్ లారీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు మిల్లులకు ఎన్ని లారీలు వస్తున్నాయి, ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందో పరిశీలించారు. వచ్చిన వెంటనే హమాలీలతో ధాన్యాన్ని అన్లోడ్ చేయించాలని, అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లుల వద్ద ధాన్యం లోడ్‌తో వచ్చిన వాహనాలు నిల్వ ఉండకూడదని, ఏ రోజు వచ్చిన లారీని అదే రోజు అన్లోడ్ చేసి పంపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజారాణి, తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి అవసరాల కోసం నీటి విడుదల

**నాగార్జునసాగర్,మే 25 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ కుడి కాల్వ ద్వారా తాగునీటి అవసరాల కొరకు సోమవారం నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు,నాగార్జునసాగర్ డ్యాం పరిధిలోని కుడి కాల్వకు డిఈ శ్రీకాంత్,ఏఈఈ సుధా,మరియు డ్యాం సిబ్బంది యాంపల్లి రమణతో కలిసి నీటిని దిగువకు వదిలారు.ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు,నీటి విడుదల నేపథ్యంలో కాల్వ పరివాహక ప్రాంతాల సిబ్బందిని,ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో డ్యాం నిర్వహణ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చెట్లముకుందాపురంలో గంగమ్మతల్లి జాతర మహోత్సవం

**పెన్ పహాడ్ మే 25(ప్రజా జ్యోతి):**

యాదవుల ఆరాధ్య దైవమైన శివపార్వతుల గంగమ్మతల్లి ఉత్సవశీ పెన్ పహాడ్ మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి జాతర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో తోరణాలుగా అలంకరించటం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.. ఈ జాతర నేపద్యంలో గుడి పరిసర ప్రాంతంలో భక్తులు భారీ సంఖ్యలో గంపలలో బోనాలు ఎత్తుకొని డీజే చప్పుళ్ళతో, మహిళా కోలాటాలు, బ్యాండ్ మేళాలతో, గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూ పండగ సందడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక యాదవ కుల పెద్దలు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. యాదవుల సంప్రదాయ ఆచారాల ప్రకారం దైవభక్తితో పూజలు అభిషేకాలు గంగమ్మ తల్లికి చేయటానికి భక్తులు తండోపతండాలుగా కదిలి వచ్చినారు యా టపోతులను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచి పొనుగోటి నరేందర్,యాదవ సంఘం పెద్దలు,గడ్డం రాములు, సింగం వెంకన్న, సింగం రాములు, మోదాల నాగరాజు, గడ్డం రాజశేఖర్, గడ్డం రామకృష్ణ, గడ్డం శంకర్, ఎల్లావుల కోటేష్,సింగం





నాగేశ్వరరావు , సింగం నాగలింగం, కోటేష్,సింగం నవీన్,గడ్డం శంకర్, ఎల్లావుల రవి, సింగం వీరబాబు, వీరబోయిన ఉపేందర్, మోదాల నగేష్, మోదాల గోపి, సతీష్,బందు మిత్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**బక్రీద్ సందర్భంగా గోవుల కుర్బానీ వద్దు..**

**హిందువుల మనోభావాలను గౌరవిద్దాం**

**మునుగోడు నియోజకవర్గ మైనార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్**

**మర్రిగూడ , మే 24 (ప్రజాజ్యోతి ):**

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని మునుగోడు నియోజకవర్గ మైనార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ భారతదేశంలో గోవును కోట్లాది మంది హిందువులు పవిత్రంగా భావిస్తారు. మత సామరస్యాన్ని కాపాడేందుకు, హిందువుల మనోభావాలను గౌరవిస్తూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను కుర్బానీ ఇవ్వకూడదని ముస్లిం మత పెద్దలు తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు.దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే అన్ని



మతాల ప్రజలు ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకోవాలి. ఈ మేరకు ముస్లిం పెద్దలు ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయం. వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు ఆయన తెలిపారు.గో సంరక్షణ కేవలం ఒక మతానికి సంబంధించిన అంశం కాదని, భారతీయ సంస్కృతి, వ్యవసాయ రంగానికి గోవు వెన్నెముక అని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే గోవును జాతీయ జంతువుగా ప్రకటించి చట్టపరమైన రక్షణ కల్పించాలని కేంద్రాన్ని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్**

**60 మంది లబ్ధిదారులకు రూ. 24,59,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధుల మంజూరు**

**మర్రిగూడ, మే 25(ప్రజాజ్యోతి ):**

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు ఒక వరం లాంటిదని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10:00 గంటలకు మర్రిగూడ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక సహకారంతో మర్రిగూడ మండలానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 24,59,000/- (ఇరవై నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల రూపాయలు) విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఈ లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్యలతో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిరుపేదలు వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అదుపు తప్పి లారీని ఢీకొట్టిన కారు..

ఇద్దరు మహిళలు మృతి, ఒకరికి గాయాలు...





**మోతె, మే 25 (ప్రజా జ్యోతి):**

మోతె మండల పరిధిలోని రాఘవపురం గ్రామ శివారులో ఎన్‌హెచ్--365పై ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు, ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం, లారీ డ్రైవర్ ఎటువంటి ఇండికేటర్ ఇవ్వకుండా అజాగ్రత్తగా అతివేగంతో అకస్మాత్తుగా లారీని ఎడమవైపుకు తిప్పడంతో వెనుక నుంచి వస్తున్న కారు అదుపుతప్పి లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో కారులో ముగ్గురు ప్రయాణికులు ఉన్నారు. వారిలో వెంకటరావమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన వెంకటమ్మను చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె కూడా మృతి చెందినట్లు సమాచారం. మరో వ్యక్తికి గాయాలైనట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# త్రిపురారం పోలీస్ వారి ముఖ్య గమనిక.

**త్రిపురారం, మే 25( ప్రజా జ్యోతి )**

త్రిపురారం మండల కేంద్రంలోని వ్యవసాయ రైతులకు వ్యవసాయ పనులు పూర్తయిన అనంతరం పొలాల్లో మిగిలి ఉన్న చెత్త చెదారం చెత్తాచెదారం, పంట అవశేషాలు మరియు గడ్డి వంటి వాటికి రైతులు నిప్పు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని త్రిపురారం పోలీస్ వారు ఎస్సై సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె నరేష్ గారు కొన్ని సూచనలు నిబంధనలు మండల రైతులకు మరియు ప్రజలకు తెలియజేయడం జరిగినది. పొలాల్లో మంటలు పెట్టడం వలన ఆ మంటలు అదుపు తప్పి సమీప గ్రామాలు, నివాస ప్రాంతాలు మరియు ఇతర వ్యవసాయ క్షేత్రాలకు వ్యాపించి భారీ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వేసవి కాలంలో గాలి వేగంగా వీచే పరిస్థితుల్లో చిన్న మంట కూడా పెద్ద అగ్ని ప్రమాదాలకు దారితీస్తోంది. అదేవిధంగా, పంట అవశేషాలను కాల్చడం వలన భూమిలో ఉండే సహజ పోషకాలు, సేంద్రియ పదార్థాలు మరియు పంటలకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు నశిస్తాయి. దీని ప్రభావంతో భూమి సారవంతత తగ్గి, భవిష్యత్తులో పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. కావున రైతులందరూ పంటల అవశేషాలను కాల్చివేయకుండా వాటిని సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించడం లేదా శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం చేయాలని సూచించడమైనది. ప్రజలు మరియు రైతులు అగ్ని ప్రమాదాల నివారణలో బాధ్యతగా వ్యవహరించి గ్రామాల్లో సురక్షిత వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖకు సహకరించగలరు.



# కొర్రీలు పెట్టకుండా తడిసిన ధాన్యంను కొనుగోలు చేయాలి

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అన్నదాతలకు ఈ హరిగోసలు

## యరుగండ్లపల్లి కొనుగోలు కేంద్రంలో అన్నదాతల కన్నీటి రోదనలు

## లారీల కొరత సాకుతో జాప్యం చేయడం సరికాదు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్.

**మర్రిగూడ, మే 24(ప్రజాజ్యోతి ):**

మర్రిగూడ మండలం యరుగండ్లపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో అకాల వర్షం కారణంగా రైతులు ఆరబోసిన వడ్లు తడిసి ముద్ద కావడంతో అన్నదాతల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఈ దుస్థితికి పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని, యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారాల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నా, ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనుగోలు చేయకుండా, మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్యలు, లారీల కొరతను సాకుగా చూపుతూ జాప్యం



చేయడం వల్లే నేడు రైతన్నకు తీరని కష్టం వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశంలో వర్ష సూచన కనిపిస్తున్నా, కనీసం తార్పాలిన్ కవర్లు కూడా సరఫరా చేయని, ఈ ప్రభుత్వం వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన, పంటంతా తడవటమే కాకుండా, మొలకలు వచ్చే ప్రమాదం ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలు హరిగోసలు పడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కల్లాల్లోనే తూకం వేసిన ధాన్యాన్ని సైతం మిల్లులకు తరలించకుండా, రోజులు గడపడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గిట్టుబాటు ధరతో పాటు సకాలంలో కొనుగోలు ప్రక్రియ పూర్తయి, న్యాయం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా, తడిసిన ప్రతి గింజను మద్దతు ధరకే బేషరతుగా కొనుగోలు చేయాలని, అలాగే తరుగు పేరుతో రైతులను నిలువుదోపిడీ చేస్తున్న మిల్లుల దందాను, అరికట్టి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ ను చంపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

## ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

**రామన్నపేట మే 25 (ప్రజా జ్యోతి)**

న్యాయవాది ఖాజా మొయిజుద్దిన్ పై పథకం ప్రకారం కారు తో దాడి చేసి హత్య చేసిన దుండగుల ను వారి వెనుక ఉన్న రాజకీయ నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



న్యాయవాదిపై ముందు నుండే బెదిరింపులు, దాడుల నేపథ్యంలో పోలీసులు సరైన భద్రత అందించలేదని ఇది విచారకరమని మరణించిన న్యాయవాది కుటుంబ సభ్యులకు ప్రభుత్వము తగినంత భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. న్యాయవాద రక్షణ చట్టం అమలులోకి వచ్చినప్పటికీ న్యాయవాదులపై దాడులు కొనసాగుతున్నయని, ఇవి పెరిగి పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఏఐఎల్‌యూ ప్రగాఢమైన సానుభూతి తెలియజేసింది. ఒక న్యాయవాదిపై వ్యక్తిగతంగా దాడి చేసి చంపితే న్యాయం దొరుకుతుందని కొంతమంది అనుకుంటున్నారని వ్యక్తులను చంపితే న్యాయం అన్యాయమైపోదని వారు అన్నారు. న్యాయవాదులపై దాడి చేయాలని సంస్కృతికి ముగింపు పలకాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ యాదాసు యాదయ్య, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, గడ్డం నర్సయ్య జితేందర్ తదితరులు పాల్గొన్నారు

# భూదాన్ భూముల వ్యవహారం.. ఈడీ విచారణకు ఐఏఎస్ అధికారి

**హైదరాబాద్,**

భూదాన్ భూముల వ్యవహారంలో ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్.. ఈరోజు(సోమవారం) ఈడీ విచారణకు హాజరయ్యారు. భూదాన్ భూముల వ్యవహారంలో మనీ లాండరింగ్ కోణంలో ఐఏఎస్ అధికారిని ఈడీ విచారిస్తోంది. అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో జరిగిన అక్రమ భూమి బదిలీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. 2024లో అమోయ్ కుమార్‌ను పలుమార్లు ఈడీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఈరోజు(సోమవారం) విచారణకు రావాల్సిందిగా ఐఏఎస్ అధికారికి ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. మూడు సేల్ డీడ్లు, బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలు అందజేయాలని నోటీసుల్లో పేర్కొంది. దీంతో ఈరోజు సేల్ డీడ్ వివరాలు, సంబంధిత డాక్యుమెంట్లతో అమోయ్ కుమార్.. ఈడీ ఎదుట విచారణకు హాజరయ్యారు.

# కొట్టుకున్న కేసులో 10 మందిని విచారించిన కోదాడ పట్టణ పోలీసులు.

**భౌతిక దాడి కేసు నమోదు.**

**నిందితులకు యూరిన్ టెస్టింగ్ కిట్స్ ద్వారా గంజాయి పరీక్ష చేయడం జరిగింది.**

**పరీక్షల్లో గంజాయి సేవించినట్లు ఏలాంటి పాజిటివ్ రిపోర్టు రాలేదు.**

**దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్ హెచ్చరించారు.**

కోదాడ రూరల్ మే 25 ప్రజాజ్యోతి
ఈ నెల 17 వ తేదీన కోదాడ పట్టణ కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ముందు జరిగిన ఘర్షణకు సంభందించి దాడి కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ శివ శంకర్ ఒక ప్రకటనలో తెలిపినారు. అనంతగిరి మండలంకు చెందిన కూలీలు ట్రాక్టర్ ట్రాలీ లో రాతీ స్థంబాలు వేసుకుని లోడ్ తో తొగర్రాయి నుండి కోదాడ పట్టంలోకి వచ్చి ఖమ్మం అడ్డ రోడ్డు నుండి అనంతగిరి వైపు వెళ్లే క్రమంలో గవర్నమెంట్ హస్పట్ వద్ద తప్పుడు మార్గంలో ఒక ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు వస్తూ ట్రాక్టర్ వైపు దుసుకొస్తారు, దీనికి సంభందించి ట్రాక్టర్ పై ఉన్న వ్యక్తులు ద్విచక్ర వాహనాలను మందలించగా ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తులు నాగులమీరా, గౌస్ లు ఇద్దరూ మాది లోకల్ మమ్ములను ఎదిరిస్తావా అని ట్రాక్టర్ వారిపై దాడికి పాల్పడ్డారు, అంతేకాక ద్విచక్ర వాహనదారులు మరి కొంతమంది స్నేహితులను పిలిపించి ట్రాక్టర్ పై ఉన్న ఆధాం, కోటేశ్వరావు లపై భౌతికంగా దాడి చేసి గాయపరిచారు, దీనికి సంబంధించి కోటేశ్వరరావు కొడుకు ఉపేందర్ పట్టణ పీఎస్ నందు ఫిర్యాదు ఇవ్వడం జరిగినది. ఈ ఫిర్యాదుపై గుంపుగా భౌతిక దాడి చేసిన కేసు నమోదు చేయడం జరిగినది. ఈ కేసు కు సంబంధించి పదిమంది నిందితులను విచారించడం జరిగిందని నిందితుల కు యూరిన్ టెస్టింగ్ కిట్స్ ద్వారా గంజాయి పరీక్షలు కూడా చేశామని, దీనిలో గంజాయి తాగినట్లు ఎలాంటి పాజిటివ్ రిపోర్ట్ రాలేదు అని సీఐ శివ శంకర్ తెలిపినారు. ఎవరైనా ఇలాంటి చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో అనుక్షణం పోలీస్ శాఖ పని చేస్తుందని గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. గంజాయి నిర్మూలనలో భాగంగా నార్కోటిక్ డాగ్ తో పట్టణంలో విస్తృతంగా తనిఖీలు కూడా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. పట్టణంలో యువత గంజాయి తాగి దాడులకు పాల్పడుతున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారని దీనిలో వాస్తవం లేదని సిఐ తెలిపారు. గంజాయి అలవాటు ఉండి గతంలో కేసుల్లో ఉన్న వారిపై పటిష్టంగా నిఘా ఉంచామని అన్నారు.



# అకాల వర్షానికి విరిగిపడ్డ భారీ వృక్షాలు

**శ్రమదానంతో రహదారిని క్లియర్ చేసిన యువకులు**

**శివన్నగూడ - సరంపేట 'శ' రోడ్డు మార్గంలో నిలిచిన రాకపోకలు**

**అధికారుల కోసం చూడకుండా రంగంలోకి దిగిన స్థానిక యువత**

**యువకుల సమయస్ఫూర్తిపై సర్వత్రా ప్రశంసలు**

**మర్రిగూడ, మే 25 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలో సోమవారం కురిసిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. వర్షానికి తోడు భారీ ఈదురు గాలులు వీచడంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ గాలుల ధాటికి శివన్నగూడ నుండి సరంపేట 'శ' రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు ఒక్కసారిగా విరిగి రోడ్డుపై అడ్డంగా పడిపోయాయి. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెట్లు అడ్డంగా పడటంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అధికారుల కోసం ఎదురుచూడకుండా.. రహదారిపై చెట్లు పడిపోయి వాహనదారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన స్థానిక యువకులు తక్షణమే స్పందించారు. ప్రభుత్వ అధికారులో, సిబ్బందో వచ్చి క్లియర్ చేస్తారని ఎదురుచూడకుండా.. సామాజిక బాధ్యతతో రంగంలోకి దిగారు. శివన్నగూడ, సరంపేట గ్రామాలకు చెందిన యువకులు సుధాకర్ రెడ్డి, రమేష్, నాగరాజు, నర్సింహా, మల్లేష్, కిరణ్ కలిసి స్వచ్ఛందంగా శ్రమదానానికి పూనుకున్నారు.

**అరగంటలో క్లియర్..... పునరుద్ధరించబడిన రాకపోకలు:**

యువకులంతా కలిసి రోడ్డుపై అడ్డంగా పడిన భారీ చెట్ల కొమ్మలను, మొద్దులను కత్తిరించి, ఎంతో శ్రమించి రోడ్డు పక్కకు తొలగించారు.



దాదాపు అరగంటకు పైగా శ్రమించి రహదారిని పూర్తిగా క్లియర్ చేశారు. యువకులు తక్షణమే స్పందించి రోడ్డును శుభ్రం చేయడంతో సమస్య తొలగిపోయి, వాహనాల రాకపోకలు యథావిధిగా సాగాయి.

**యువతకు స్థానికుల అభినందనలు**

అకాల వర్షం వేళ విపత్తును ఎదుర్కొని, ప్రయాణికుల ఇబ్బందులను తీర్చిన యువకుల సమయస్ఫూర్తిని, సామాజిక స్పృహను స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శ్రమదానం చేసిన యువకులు మాట్లాడుతూ.. భవిష్యత్తులోనూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అనుకోని ఆపదలు సంభవించినప్పుడు యువత అంతా బాధ్యతగా స్పందించి సహాయసహకారాలు అందించాలని వారు పిలుపునిచ్చారు.

# హైకోర్టు న్యాయవాది హత్య కేసు.. వెలుగులోకి సంచలన విషయాలు..

**హైదరాబాద్,**

తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రూ.10 లక్షల సుపారీతో ఐదుగురు సభ్యుల ముఠా న్యాయవాది హత్యకు పాల్పడినట్లుగా పోలీసులు గుర్తించారు. కిషన్ అనే వ్యక్తి ద్వారా వినయ్ గ్యాంగ్‌తో ఈ హత్యకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రధాన అనుమానితుడు వినయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మరో నలుగురు నిందితులు గోవా, కల్వకుర్తికి పారిపోయినట్లు గుర్తించారు. అయితే, పోలీసుల అదుపులోనే నిందితులు ఉన్నట్లు సమాచారం. న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ హత్యకు ఉపయోగించిన సెకండ్‌హ్యాండ్ కారును ఆరునెలల ముందే కొనుగోలు చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. న్యాయవాది కదలికలపై నిందితులు పలుమార్లు రెక్కీ నిర్వహించారు. న్యాయవాదిని ఇంటి వద్ద కారుతో ఢీకొట్టి 20 మీటర్లు లాక్కెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో దృశ్యాలు రికార్డు అయ్యాయి. వక్ఫ్ భూముల వివాదం హత్యకు ప్రధాన కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. 'మా నాన్నకు ముందే బెదిరింపులు వచ్చాయి' అని మృతుడి కుమారుడు ఫర్హాన్ ఆరోపిస్తున్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముజాహిద్ ఆలంఖాన్, మహబూబ్ ఆలంఖాన్‌ల నుంచి పోలీసులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. ఈ కేసును వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచంలోనే గొప్ప నిధి.. తాజ్‌మహల్ అందానికి మార్కో రుబియో ఫిదా..

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తాజ్‌మహల్ అందానికి ఫిదా అయ్యారు. భారత్ పర్యటనలో భాగంగా ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కొద్ది సేపటి క్రితం సందర్శించారు. ఆయనతో పాటు భార్య జెనెట్ రుబియో, భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ కూడా తాజ్‌మహల్‌ను సందర్శించారు. ఈ నేపథ్యంలో తాజ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.. తాజ్ మహల్ వద్ద దాదాపు గంటన్నర పాటు గడిపిన రుబియో దంపతులు సందర్శకుల పుస్తకంలో ప్రత్యేక సందేశం రాశారు. 'ప్రపంచంలోనే గొప్ప సంపదను సందర్శించేందుకు మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు' అంటూ రుబియో దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. మార్కో రుబియో నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించేందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. ఇప్పటికే ఆయన కోల్‌కతా, న్యూఢిల్లీ పర్యటనలు పూర్తి చేసి, ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో కీలక చర్చలు జరిపారు . మంగళవారం జరగబోయే క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం భారత పర్యటనను పూర్తి చేసుకుని అమెరికాకు పయనమవుతారు.